# కేసీఆర్‌ను టచ్ చేస్తే రాష్ట్రం అగ్నిగుండమే

**- హామీలు నెరవేర్చకుండా విజయోత్సవ సభలా?**

**- ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి**



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 20 (ప్రజా శంఖారావం):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే కేసీఆర్ ను విమర్శించడమే ధ్యేయంగా పెట్టుకున్నారని, కేసీఆర్‌ను టచ్ చేస్తే రాష్ట్రం అగ్గి గుండమే అవుతుందని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి హెచ్చరించారు. రైతులను నిండా ముంచిన సీఎం రేవంత్ రెడ్డి అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. బుధవారం బీ అర్ ఎస్ జిల్లా పార్టీ కార్యాల యంలో విలేకరుల సమావేశంలో జీవన్ రెడ్డి మాట్లాడారు. మూసి నది ప్రక్షాళనకు బదులు రైతులకు రుణ మాఫీ చేయా లని, ఎన్నికల సమయంలో టీ పీ సీ సీ అధ్యక్షుడిగా ఉన్నపుడు వరంగల్ సభలో రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి, అదే వరంగల్ లో ముఖ్యమంత్రిగా విజయోత్సవ సభలు ఎలా నిర్వహిస్తారని ఎద్దేవా చేశారు. రైతులు 9 హామీలు ఇచ్చి ఒక్కటి అమలు చేసిన పాపాన పోలేదని గుర్తు చేశారు. ఆనాడు రైతుల పక్షాన నిలిచింది బీఆర్ఎస్ పార్టీ అయితే ఈనాడు రైతు లను నిండా ముంచింది కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. దేవుళ్ళ మీద ఒట్లు వేసి, దేవుళ్ళకి శ ఠగోపం పెట్టిన ఏకైక ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది రేవంత్ రెడ్డి అని ఎద్దేవ చేశారు. మాట మాట్లాడితే అబద్దాలు తప్ప అభివృద్ధి చేతకాని పార్టీ కాం గ్రెస్ పార్టీ అని, ఫ్రస్టేషన్ లో ముఖ్యమంత్రి ఏదేదో మాట్లాడు తున్నారని, మహారాష్ట్రలో సైతం అబద్ధపు ప్రచారాలు చేసి ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చారన్నారు. ఫాదర్ ఆఫ్ ద లయ్యర్ గా రేవంత్ రెడ్డి మిగిలి పోయారని ఆయన ఆరోపిం చారు. పొద్దున లేచింది మొదలు పడుకునే వరకు కేసీఆర్ పేరు తప్ప మరొకటి మాట్లాడడం లేదన్నారు. తినే తిండి, పొందిన పదవి, నడిచే రోడ్డు, తాగు తున్న నీళ్లు, సెక్రెటరేట్ అన్ని కేసీఆర్ పెట్టిన బిక్షేనని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి గుర్తు చేశారు.. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం సాధించకుంటే ముఖ్య మంత్రిగా పదవి అనుభవించే వాడివా అని అన్నారు.. రేవంత్ రెడ్డి కే సీఆర్ ఆనవాళ్లు తెలంగాణలో లేకుండా చేస్తానని మాట్లాడుతున్నాడని కెసిఆర్ ను ముట్టు కుంటే రాష్ట్రమంతా అల్లకల్లోలం అవుతుందని అన్నారు. 20 సంవత్సరాలు పోరా టం చేసి చావు నోట్ల తల పెట్టీ తెలంగాణ తెచ్చిన ఘనత కెసి ఆర్ దని, తెలంగాణకు కేసీఆర్ వట వృక్షమని ఆయన వెంట్రుక కూడా పీకలేవని ఆయన ఘాటుగా హెచ్చరించారు. కేసీఆర్ ను టచ్ చేయడం మీ గురువు చంద్రబాబు నాయుడు, వైఎస్ ఆర్. రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డిలతోనే కాలేదని నీతో ఎలా అవుతుందని, పనికిరాని పంథాలతో సమయాన్ని వృధా చేసుకో వద్దని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రం ఇవ్వకుంటే మెడలు వంచి సాధించుకున్నామని, కేసీఆర్, కేటీఆర్ లను ముట్టుకుంటే తెలంగాణ అగ్ని గుండం అవుతుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలల్లో రైతులకు రైతు భరోసా, రుణమాఫి, పది రకాల పంటలకు మద్దతు ధర ఎటు పోయిందని ప్రశ్నించారు. మీ పాలన ఇదే మాదిరిగా కొనసాగితే కాంగ్రెసోళ్ళను ప్రజలు తన్ని తరిమి కొడతారని ఆయన హెచ్చరించారు.కెసిఆర్ పాలనలో తెలంగాణ పురోగతి సాధిం చిందని, రేవంత్ రెడ్డి పాలనలో అధోగతి పాలవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిజామాబాద్ ప్రథమ పౌరురాలు నీతూ కిరణ్ భర్త కు రక్షణ లేదని, ఇక ప్రజల పరిస్థితి వేరే చెప్ప నక్కర లేదన్నారు. పట్టపగలే బీఆర్ఎస్ నాయకుల మీద దాడులు చేస్తున్నారంటే కాంగ్రెస్ నాయకుల సపోర్టే కారణ మన్నారు. దాడి చేసిన వారిపై పోలీసులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పిసిసి ప్రెసిడెంట్ ఉన్న జిల్లాలో ప్రజలకు రక్షణ లేదని గుర్తు చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పీ చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు, మాజీ కూడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, నగర అధ్యక్షుడు సిర్పరాజు, బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## యాంటీ బయాటిక్స్‌తో అనర్థాలు



**లింగంపేట, నవంబర్ 20 (ప్రజా శంఖారావం):** ఎలారెడ్డి నియెజనవర్గంలోని లింగంపేట్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో యాంటీ బయాటిక్స్ అధికంగా వాడితే ఆరోగ్యానికి ప్రమాదమని లింగంపేట మండల వైద్యాధికారి హిమబిందు తెలిపారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలతో యాంటీ బయాటిక్స్ వాడొద్దని ఆమె ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తరచూ యాంటీ బయాటిక్స్ తీసుకోవడంతో ఏదైనా జబ్బు వచ్చినపుడు అవి పని చేయడంలేదన్నారు. అనవసరంగా వీటి వాడకంతో కలిగే నష్టాలపై గ్రామాల్లో ప్రజలకుఅవగాహన కల్పించాలని ఆమె సూచించారు.

## సర్వేను పరిశీలించిన తహసీల్దార్



**ఆర్మూర్, నవంబర్ 20 (ప్రజా శంఖారావం):** సమగ్ర ఇంటిటి సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని ఆలూర్ తాహసిల్దార్ రమేష్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం పంచాయతీ సెక్రటరీ రాజలింగం, ఆర్ ఐ రఫిక్ తో కలిసి సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి కుటుంబం సర్వేను సమగ్రంగా నిర్వహించి తప్పులు దొర్లకుండా పూర్తి వివరాలు నమోదు చేయాలని ఎన్యూమరేటర్లకు సూచించారు. ఇప్పటి వరకు ఆలూర్ మండల కేంద్రంలో 94% కుటుంబాల సర్వే పూర్తి అయినందున మిగిలిన సర్వేను ఒకటి రెండు రోజు ల్లోగా పూర్తి చేయాలని సూచించారు. సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు దగ్గరుండి వారికి సలహాలు, సూచనలు ఇస్తూ లక్ష్యం పూర్తి చేయాలని, వివరాలన్నీ డాటా ఎంట్రీ చేయవలసి ఉన్నందున తప్పులు లేకుండా జాగ్రత్తగా చూసుకోవాలని ఎన్యూమరేటర్లకు తెలిపమాన్నారు. సర్వే వివరాలు నమోదు చేసుకొనుటకు ఏర్పాట్లు చేశామని తెలియజేశారు.

## ప్రజా పాలన కళాయాత్ర

**మెదక్, నవంబర్ 20 (ప్రజా శంఖారావం):**



హవేలీ ఘన్పూర్ మండలం ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలు కళా యాత్ర జిల్లా పాలనాధికారి ఆదేశానుసారం సమాచార శాఖ జిల్లా పౌర సంబంధాల అధికారి ఆద్వర్యంలో సంబంధిత శాఖల సమన్వయంతో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు వివిధ పాటల రూపంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన యేడాది పూర్తవుతున్న సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాల కళాకారులు కళా ప్రదర్శన రూపంలో ఆరు గ్యారెంటీ పథకాల అమలు తీరును కళాకారుల చే ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల పై విస్తృత ప్రచారం ప్రచారం చేయడంలో జిల్లాలో మండలాల వారీగా కళాయాత్ర కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి టీం లీడర్ సిద్ధులు, సంబంధిత సాంస్కృతిక సారథి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## జుక్కల్ ఎమ్మెల్యేను అభినందించిన మంత్రి



**జుక్కల్, నవంబర్ 20 (ప్రజా శంఖారావం):** కామారెడ్డి జిల్లా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మరియు మద్నూర్ ఏఎంసీ చైర్మన్ సౌజన్య రమేష్ బుధవారం రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలి శారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి అభినందించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.జుక్కల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతు జుక్కల్ నియోజకవర్గంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లను ఎంపిక చేసిన విధానాన్ని గురించి మంత్రి కి వివరించారు.రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఇంటర్వ్యూ పద్ధతిలో ఏఎంసీ లను ఎంపిక చేశామని తెలిపారు.స్థానిక మండల అధ్యక్షులు మరియు సీనియర్ నాయకుల సమక్షంలో ఆశావాహులందరిని విడి విడిగా కొన్ని ప్రశ్నలతో ఇంటర్వ్యూ చేశామని.ఎవరైతే సరైన సమాధానాలు చెప్పి ఎక్కువ మార్కులు సాధించారో వారినే చైర్మన్ లు గా ఎంపిక చేశామని మంత్రి గారికి వివరించారు.జుక్కల్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ల ఎంపిక అత్యంత పారదర్శకంగా జరిగిందని చెప్పారు.నూతన విధానంలో ఏఎంసీ చైర్మన్ ల ఎంపిక చేపట్టిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు అభినందించారు.ఈ కార్యక్రమం లో ఏఎంసి వైస్ చైర్మన్, పరమేష్ పటేల్, మద్నూర్ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్, రామ్ పటేల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమాన్లు, స్వామి నాగేష్, పటేల్,వాట్నాల్వార్ రమేష్ అమూల్ తదితరులు ఉన్నారు. వీరితో పాటు జుక్కల్ బిచ్కుంద తదితర మండలాలకు చెందిన నాయకుడు ఉన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 20 (ప్రజా శంఖారావం):** అంగన్వాడీల. స్థానిక సమస్యలను పరిష్కరించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు బుధవారం నగరంలోని సిఐటియు కార్యాలయంలో జరిగిన అంగన్వాడీ జిల్లా కమిటీ సమావేశం సందర్భంగా అంగన్వాడీ సమస్యల పైన చర్చించటం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ మినీ టీచర్లను మెయిన్ టీచర్లుగా గుర్తించి నప్పటికీ వేతనాలను మాత్రం ఐదు నెలలుగా బకాయిలు పెట్టటం సరైంది కాదని ఇప్పటికైనా బకాయి వేతనాలను విడుదల చేయటంతో పాటు మినీ అంగన్వాడి కేంద్రాలలో ఆయాలను నియమించాలని ఆమె డిమాండ్ చేశారు అదేవిధంగా అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా గ్రాటివిటీ పెన్షన్ చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. అదేవిధంగా గత ఎనిమిది నెలలుగా అంగన్వాడీ కేంద్రాలకు హత్యలు చెల్లించకపోవడంతో ఇంటి యజమానులు టీచర్లను మానసికంగా వేధిస్తున్నారని, కూరగాయల బిల్లులు పైగా బకాయిలు ఉన్నాయని సెంటర్కు సరఫరా చేసే బియ్యం కొలతలకు అనుగుణంగా ఇవ్వటం లేదని కొంతకాలంగా అంగన్వాడీ కేంద్రాలకు రిపోర్టు రిజిస్టర్లు ఇవ్వకపోవడంతో అంగన్వాడీ టీచర్లే ప్రతి నెల జిరాక్సులు తీసుకొని రిపోర్టులు రాసి ఇవ్వాల్సిన పరిస్థితి వస్తుందని. గత నాలుగు సంవత్సరాలుగా అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించే ఈవెంట్లకు చెల్లించాల్సిన డబ్బులు చెల్లించటం లేదని ఫలితంగా ప్రతి అంగన్వాడీ టీచర్లు సంవత్సరానికి 2000 రూపాయలకు పైగా నష్టపోతున్నారని అంగన్వాడి కేంద్రాలలో ఇచ్చే పోపు సామాన్లు సరిగా ఉండటం లేదని వీటిని సరి చేయాల్సిన ప్రభుత్వము అధికారులు పట్టించుకోకపోవడంతో అంగన్వాడీ ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె అన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం జోక్యం చేసుకొని అంగన్వాడీ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని రికార్డులను అందించాలని బియ్యం పోపు సామాన్లు సరిపడా నాణ్యతతో కూడినవి ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో ఆందోళన చేయాల్సి వస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దేవగంగు, ఈ స్వర్ణ, చంద్రకళ, వాణి, యమునా, జ్యోతి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



**మెదక్, నవంబర్ 20 (ప్రజా శంఖారావం):** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందగా మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించారు. హవేలీ ఘనాపూర్ మండలం ఫరీద్ పూర్ వద్ద సమీపంలో మంగళవారం సాయంత్రం బైక్ అదుపు తప్పి ఇద్దరు యువకులు మృతి చెందిన విషయం తెలిసిందే. మండలంలోని జక్కన్నపేట గ్రామానికి చెందిన ప్రభాకర్, మహేష్ అనే యువకులు మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఏం పద్మాదేవేందర్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. చిన్న వయసులో ఇద్దరు మరణించడం చాలా బాధాకరమన్నారు. ఇరువురి కుటుంబాలను ప్రభుత్వ మాదుకోవాలని డిమాండ్ చేశారు. వెంట మెదక్ పట్టణ బీఆర్ఎస్ పట్టణ కన్వీనర్, మున్సిపల్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, జక్కన్నపేట మాజీ సర్పంచ్ చామంతుల సత్యనారాయణ తదితరులున్నారు.

## మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**



**భీంగల్, నవంబర్ 20 (ప్రజా శంఖారావం):** కాంగ్రెస్ పార్టీ అన్ని రకాల వడ్లకు(దొడ్డు,సన్నాలు) క్వింటాలుకు 500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చింది.కానీ ఇప్పుడు కేవలం సన్న వడ్లకే బోనస్ ఇస్తామనడం,దొడ్డు వడ్లకు ఇవ్వమని మాట మార్చడం రైతులను వచించడమే. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాం అని ఆర్భాటంగా చెబుతున్నా క్షేత్ర స్థాయిలో ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరగలేదు. ప్రభుత్వం బోనస్ ఎగ్గొట్టడానికే ధాన్యం కొనుగోలు చేయడంలో ఉద్దేశ్యపూర్వకంగానే జాప్యం చేస్తుంది. ప్రభుత్వము వడ్ల కొనుగోలు జాప్యం చేయడం వల్ల విధిలేక రైతులు వడ్లను ప్రవేట్ దళారులకు అమ్మి నష్టఎతున్నారు. వ్యవసాయ శాఖ అధికారుల దగ్గర ఏ రైతు ఎన్ని ఎకరాలలో వరి పండించారో లెక్కలు ఉంటాయి ప్రభుత్వం చేసిన జాప్యం వల్ల ఇదివరకే ప్రవేట్ వ్యాపారులకు అమ్ముకున్న రైతులకు దొడ్లకు మరియు సన్నాలకు వ్యవసాయ శాఖ లో ఉన్న లెక్కల ప్రకారం ఎకరానికి 25 క్వింటాళ్ల చొప్పున లెక్క కట్టి క్వింటాలు కు 500 బోనస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ఇప్పుడు కొనుగోలు కేంద్రాల్లో తీసుకుంటున్న దొడ్డు వడ్లకు కూడా క్వింటాలుకు 500 బోనస్ ఇవ్వాలి.లేకపోతే రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం మోసంపై రైతులతో కలిసి బీఆర్ఎస్ పోరుబాట పడుతుంది...

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**భీంగల్, నవంబర్ 20 (ప్రజా శంఖారావం):** బాల్కొండ మండలం, వన్నెల్,బి గ్రామం నుండి కొత్తపల్లి రోడ్డు వరకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం బిటి రోడ్డు కొరకు 100 లక్షలు మాజీ మంత్రి బాల్కొండ శాసన సభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి మంజూరు చేయడం జరిగింది. ఇట్టి బిటి రోడ్డు పనులు పూర్తి అయినందున బుధవారం వన్నెల్, బి గ్రామ ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు మాజీ సీఎం కెసిఆర్, మాజీ మంత్రి ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి చిత్ర పాటలకు పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకొని కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సోసైటీ చైర్మన్ సూరజ్ రెడ్డి, బీఆర్ఎస్ వన్నెల్, బి గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ చారి, పన్నాల గంగారెడ్డి, రేంజర్ల సాయన్న, బాల్కొండ పార్టీ అధ్యక్షులు సిరికంటి సాగర్ యాదవ్, కన్న పోశెట్టి, ఫయాజ్ అలీ, ప్రసాద్ గౌడ్, ధర్మాయి రాజేందర్, సుభాష్, గడ్డం మహేష్, రాజా గంగారాం, బక్కూరి రాజేశ్వర్, కాల గంగారాం, ద్యావతి రవి, మగ్గిడి రాయదాసు, దేవేందర్, భూమేశ్వర్, కృష్ణ మూర్తి, సాయిరెడ్డి, చిన్న రెడ్డి, తెడ్డు చెక్రి బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ధాన్యం లారీ బోల్తా

**సిరికొండ, నవంబర్ 20 (ప్రజా శంఖారావం):** సిరికొండ మండలం చిమన్ పల్లి గ్రామం నుండి నిజామాబాద్ జిల్లాలోని రైస్ మిల్ కు ధాన్యాన్ని తరలించే మాంగమధ్యం ధర్పల్లి మండల శివారులో ధాన్యం లారీ బ్రేకులు విఫలం అవడంతో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న పంట పొలాల్లో బోల్తా పడింది. లారీలు సుమారుగా 860 బస్తాలతో నిండివుందని, ఈ ప్రమాదంలో డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డాడని ఎలాంటి గాయాలు కాలేదని స్థానికులు తెలిపారు.



